నేడు అశోక్ గార్డెన్స్‌లో విజయదశమి

ఆల్విన్‌కాలనీ: స్వయం సేవక్ సంఘాన్ని విజయ దశమినాడు డా. కేశవరావ్ బలీరాం హెడ్గేవార్ స్థాపించారు. స్వయం సేవక్ సంఘాన్ని స్థాపించి ఈ విజయదశమికి 100 సంవత్సరంలోకి అడుగు పెడుతున్నది. ఈ సందర్భంగా ఆస్‌బెస్టాస్ కాలనీలోని అశోక్ గార్డెన్స్‌లో ఆదివారం ఉదయం 9:30 గంటలకు విజయదశమి కార్యక్రమం నిర్వహించనున్నట్లు భాగ్ సంఘచాలక్ సుభాష్ చంద్రబోస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విజయదశమి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారతీయ కార్యకారిణి సదస్సులు, ఆర్ఎస్ఎస్ వి.భాగయ్య వక్తగా హాజరవుతారని తెలిపారు. పథ సంచనలంలో పాల్గొనే స్వయం సేవకులు దండ సహిత గణవేష్ ధరించి ఉదయం 7 గంటలకు కార్యక్రమ స్థలానికి చేరుకోవాలన్నారు.

నేడు రక్తదాన శిబిరం

కూకట్‌పల్లి: సంకల్ప ప్రింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అసోసియేషన్ సభ్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2013 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో ఈ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి బీబీఆర్ ఆసుపత్రి వారికి అందజేస్తున్నామని తెలిపారు. అదే విధంగా ఈ సంవత్సరం సంస్థ 12వ వార్షికోత్సవం సందర్భంగా కూకట్‌పల్లిలోని చింతపట్ల వెంకయ్య పార్కు ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరుకానున్నారు.

ఉచిత వైద్య శిబిరం.. అవగాహన



వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జోన్ పరిధిలో శనివారం కూకట్‌పల్లి జోన్, మూసాపేట సర్కిల్ జీహెచ్ఎంసీ, ఎంటమాలజీ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఎన్ఐఎన్ ప్రొఫెసర్లచే ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సిబ్బందికి ఈఎస్ఐ ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా మహిళా సిబ్బందికి గైనకాలజీ వైద్యులచే వైద్యం, సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో డీసీ రమేష్, ఏఎంఓహెచ్ డా.కిరణ్, అధికారులు జమీల్, ఉదయ్‌కుమార్, వైద్యులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్, సవరణలకు అవకాశం

ఆల్విన్‌కాలనీ: ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయటానికి ఆదివారం వార్డు ప్రాంగణంలో అవకాశం కల్పిస్తున్నట్లు వివేకానంద నగర్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ అప్‌డేట్, మార్పులు, చేర్పులు చేయనున్నట్లు సభ్యులు తెలిపారు. ఆధార్ అప్‌డేట్, చిరునామా మార్పుకోసం విద్యుత్ బిల్లు, బ్యాంక్ స్టేట్‌మెంట్, అద్దె ఒప్పందం, పాస్‌పోర్టు, పేరు సవరణ కోసం పాన్ కార్డు, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర ప్రభుత్వ గుర్తింపు పత్రాలు తీసుకురావాలని తెలిపారు.

మ్యాన్‌హోల్ పునరుద్ధరణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్ కాలనీలో మ్యాన్‌హోల్ కుంగిపోవటంతో పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులను శనివారం పీఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయినేని చంద్రకాంత్‌రావు, ప్రసాద్ కాలనీ వాసులు తదితరులు పాల్గొనారు.

ఉచిత శిక్షణ.. ఉపాధి అవకాశాలు

ఆల్విన్‌కాలనీ: టెక్ మహీంద్రా ఫౌండేషన్, నియోకర్సర్ ఆధ్వర్యంలో పలు కోర్సుల్లో నిరుద్యోగ యువతకు 3 నెలల ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సంస్థ నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కూకట్‌పల్లి ప్రశాంత్ నగర్‌లోని సోని కాంప్లెక్స్‌లోని సంస్థ చిరునామాలో శిక్షణ ఉంటుందన్నారు. బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీస్, ఎంఎస్ ఆఫీస్, టైపింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, జావా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్, ఇంటర్వ్యూ స్కిల్స్ తదితర అంశాలలో శిక్షణ ఇస్తామన్నారు. ఇంటర్, డిగ్రీ పూర్తైన అభ్యర్థులు 18 నుంచి 28 సంవత్సరాల వయస్సు వారు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన వారు మరిన్ని వివరాలకు 7799594242, 8899694242 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. అక్టోబర్ 15 నాటికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి జయంతి



నివాళులర్పిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

కూకట్‌పల్లి: కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ జి. వెంకటస్వామి జయంతి సందర్భంగా శనివారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీ రమేష్, మూసాపేట ఏసీపీ మల్లేశ్వర్, అధికారులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీదేవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్ కుమార్తె గాయత్రి పార్థివ దేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు – కూకట్‌పల్లి

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు

దసరా పండుగను పురస్కరించుకొని పలు దేవాలయాల్లో అమ్మవారి నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవాలయాలు, మండపాల్లో నెలకొల్పిన అమ్మవారికి శనివారం ఉదయం, సాయంత్రం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. – కూకట్‌పల్లి



రేణుకా ఎల్లమ్మ ఆలయంలో వైష్ణవి దేవి అలంకరణలో అమ్మవారు



కేపీహెచ్‌బీ కాలనీలోని కనకదుర్గాదేవి ఆలయంలో అన్నపూర్ణాదేవిగా..



కేపీహెచ్‌బీకాలనీలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అన్నపూర్ణేశ్వరి అలంకరణలో..



సుమిత్రానగర్‌లోని కనకదుర్గాదేవి ఆలయంలో గాయత్రిదేవిగా..



కేపీహెచ్‌బీ కాలనీలో కళాకారులతో కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్‌రెడ్డి, మమత తదితరులు



పర్వత్‌నగర్ చౌరస్తా దుర్గామాత పూజలో ఎస్ఐలు దేవరాజ్, మల్లయ్య నాయక్ తదితరులు



మూసాపేటలో యంగ్‌స్టార్ యూత్ అసోసియేషన్ అమ్మవారి వద్ద ..



మూసాపేట నల్లపోచమ్మ ఆలయంలో..



వి.రామారావునగర్ ఆలయం పూజలో పాల్గొన్న నాగుల సత్యం గంగపుత్ర



వివేకానందనగర్ దుర్గామాత వద్ద పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్, గంగుమళ్ల వరప్రసాద్

బంగారు బతుకమ్మ ఉయ్యాలో..

కూకట్‌పల్లిలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం కూకట్‌పల్లిలోని వెంకట్‌రావు నగర్ చౌరస్తాలో, పలు అపార్టుమెంట్ల వద్ద మహిళలు అందరూ కలిసి బతుకమ్మలను పేర్చి ఆటా పాటలతో సందడి చేశారు. అనంతరం ఐడీఎల్ చెరువు వద్ద బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆడి పాదారు. అనంతరం బతుకమ్మ కుంటలో నిమజ్జనం చేశారు. – కూకట్‌పల్లి జోన్ బృందం



ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మాన్‌నగర్, ఎస్సీ బస్తీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వద్ద..



మూసాపేట శ్రీహరినగర్‌లో ..







షిరిడీ హిల్స్‌లో..



బీఆర్ఎస్ భవన్‌లో జరిగిన బతుకమ్మ వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి



జలవాయు విహార్ సమస్యలను పరిష్కరిస్తా

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని జలవాయు విహార్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, సీవరేజ్ బోర్డు అధికారులు, కాలనీ వాసులతో కలిసి శనివారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదర్‌నగర్ డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. అభివృద్ధి పనులను దశల వారీగా చేపడుతున్నామన్నారు. అసంపూర్తి పనులను త్వరలోనే పూర్తి చేయిస్తానన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు, ఎలక్ట్రికల్, శానిటేషన్, ట్రాఫిక్ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, మేనేజర్ ప్రశాంతి, కాలనీ వాసులు పాల్, వివేక్, సుబ్బయ్య, సైదేశ్వరరావు, ప్రసాద్, విఠల్, మహేందర్, వెంకటేష్, జగన్నాథ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు, అధికారులు

తెలంగాణ ఐకాన్ అవార్డుల ప్రదానోత్సవం

రాయదుర్గం: విభిన్న రంగాలలో ప్రతిభ చాటిన వారిని ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని టీహబ్ ప్రాంగణంలో శనివారం తెలంగాణ ఐకాన్ అవార్డుల పేరిట ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూ ట్యూబర్లు, బ్లాగర్లు, ఇతరులకు అవార్డులను అందించారు. తెలంగాణ మాజీ సీఎస్ అజయ్‌మిశ్రా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తెలంగాణ ఐకాన్ అవార్డుల రెండో ఎడిషన్ కార్యక్రమంలో విభిన్న రంగాల వారికి అవార్డులు అందించారు. కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ, ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్త మహ్మద్ ఖలీకర్ రెహమాన్, టీఎస్ఐ హైదరాబాద్ ఈడీ సంజనా షా, తెలంగాణ బ్లాగర్స్ కమ్యూనిటీ వ్యవస్థాపకుడు అబ్దుల్ మొయిద్, విజిట్రాన్ ఫ్యాషన్ లైఫ్‌స్టైల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంఆర్ నజీమ్‌షేక్ పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర మాజీ ముఖ్య ప్రధాన కార్యదర్శి అజయ్‌మిశ్రా

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

రాయదుర్గం: టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో 11,12 తేదీల్లో రెండురోజుల పాటు దసరా ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు రవీందర్‌రెడ్డి తెలిపారు. 11న ఉదయం 6 గంటలకు సాయిబాబాకు కాగడ హారతితో ప్రారంభిస్తారు. అనంతరం 7.30 నుంచి 9 గంటల వరకు సాయిబాబా ,దత్తాత్రేయస్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహిస్తారు. సాయంత్రం పల్లకీ సేవ ఉంటుందన్నారు.అనంతరం జమ్మి పూజ జరుగుతుందన్నారు.

విద్యుదాఘాతంతో లైన్‌మెన్‌కు గాయాలు

మూసాపేట: విద్యుదాఘాతంతో ఓ విద్యుత్ లైన్‌మెన్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... బోరబండకు చెందిన ఎండీ ఇలియాస్ (38) బాలాజీనగర్ సెక్షన్‌లోని విద్యుత్ కార్యాలయంలో లైన్‌మెన్‌గా రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాడు. సెక్షన్ పరిధిలోని బాలాజీనగర్‌లో విద్యుత్ స్తంభంపై హెచ్.వి. ఫ్యూజ్ పోయిందని ఫిర్యాదు అందడంతో సరి చేసేందుకు వెళ్లాడు. విద్యుత్ ఆపివేసినప్పటికీ 11 కేవీ వైరు కావటంతో ఒక వైర్ ద్వారా విద్యుత్ సరఫరాతో విద్యుదాఘాతంతో స్తంభంపై నుంచి పడ్డాడు. వెంటనే స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. మోచేతికి, కాళ్లకు గాయాలు కావడంతో పాటు 20 శాతం కాలిన గాయాలయ్యాయని వైద్యులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సుమిత్రానగర్‌లో డిజిటల్ కార్డు సర్వే

కూకట్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒకే రాష్ట్రం, ఒకే కార్డు ఉద్దేశంతో డిజిటల్ కార్డు అందించాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నది. అందులో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో సుమిత్రా నగర్ బస్తీని పైలెట్‌ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. శనివారం ఈ బస్తీలో రేషన్ కార్డు కలిగిన కుటుంబాల వివరాలను జీహెచ్ఎంసీ సిబ్బంది సేకరించింది. ఈ సర్వేలో ఎవరైనా కుటుంబ సభ్యులు చనిపోయినా, నూతన కుటుంబ సభ్యుల వివరాలు నమోదు కానీ పక్షంలో వారి వివరాలను కూడా నమోదు చేసుకుంటున్నట్లు జీహెచ్ఎంసీ కమ్యూనిటీ ఆర్గనైజర్ బట్టల పాపన్న గౌడ్ తెలిపారు. ఇంటింటికీ తిరుగుతూ పూర్తి స్థాయిలో జన్మించిన తేది, ఆధార్ కార్డు వివరాలు, ఫోన్ నెంబర్, ఇంటి చిరునామా తదితర వివరాలు నమోదు చేస్తున్నారు.



సర్వే చేస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన

కేపీహెచ్‌బీకాలనీ: జీఓ నెం 11 ప్రకారం వేతన సవరణ, బకాయిలు చెల్లించాలని జేఎన్‌టీయూహెచ్‌లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు శనివారం నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం జీవో నెం 11ను దాదాపు 6 సంవత్సరాల క్రితం జారీ చేసిందని, దీని ద్వారా కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సరైన పని పరిస్థితులు, వేతన సవరణలు కల్పించాలని ఆదేశించిందని గుర్తు చేశారు. ఈ జీవో రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తుండగా .. జేఎన్‌టీయూహెచ్‌లో మాత్రం వేతన సవరణలు, బకాయిల చెల్లింపులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జేఎన్‌టీయూహెచ్ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.



జేఎన్‌టీయూలో నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462
9705444132